# చినుకు పడితే చిత్తడే !

- అధ్వానంగా మహాలక్ష్మి వీధి రహదారి
- రహదారిపై కాలినడక కూడా కష్టమేనని కాలనీవాసుల ఆవేదన
- మరమ్మతు చేయాలని వేడుకోలు

వేములవాడ, జూన్ 12: వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి రహదారి చిన్న చినుకు పడినా చిత్తడిగా మారుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండో బైపాస్ రహదారిలోని మహాలక్ష్మి వీధి నుంచి సంకపల్లి వెళ్లే రహదారి సుమారు మూడు కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ రహదారిని కాలనీవాసులతోపాటు, కస్తూర్బా పాఠశాల, గౌడ కులస్తులు, చేపలు పట్టేందుకు వెళ్లేవారు ఈ రహదారినే వినియోగిస్తుంటారు. మహాలక్ష్మి వీధిలోని మూలవాగు నుంచి కూడా ఇసుకను అనుమతిస్తుండగా ఈ రహదారిపై వాహనాల రాకపోకలు పెరిగాయి. ఇసుక ట్రాక్టర్ల రాకతో చిన్నపాటి వర్షానికి పూర్తిగా రహదారి బురదమయమై అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితిలో ఉందని కాలనీవాసులు అంటున్నారు. మరోవైపు ఇసుక ట్రాక్టర్లతో వర్షం వస్తే బురద, లేదంటే దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కస్తూర్బా పాఠశాల కూడా ఇటువైపే ఉండడంతో వెళ్లేందుకు ఉపాధ్యాయులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే నడవలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. వాహనాలు నడవడం ద్వారా రహదారులపై గుంతలు ఏర్పడి నీటి నిల్వలు కూడా పెరిగి దోమలతో సీజనల్ వ్యాధులకు గురవుతున్నామని కాలనీలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో వర్షానికి బురదమయమైన రహదారి

### ఈ దారిపై నడిచే పరిస్థితి లేదు



చిన్నపాటి వర్షం పడినా ఈ రహదారిపై నడిచే పరిస్థితి లేదు. సుమారు మూడు కిలోమీటర్ల పొడవునా రహదారి ఉంది. పాఠశాల ఉపాధ్యాయులతోపాటు వ్యవసాయ పనులకు వెళ్లేవారు, ప్రజలు ఈ రహదారిని వినియోగిస్తుంటారు. ఇసుక ట్రాక్టర్లను కూడా అనుమతిస్తుండడంతో పూర్తిగా రహదారి ధ్వంసం అయిపోయి నీటి కుంటలా తయారైంది. అధికారులు మా బాధలు విని రహదారిని మరమ్మతు చేయడమే కాకుండా ఇసుక ట్రాక్టర్లను కూడా ఇటువైపు అనుమతించవద్దని కోరుతున్నాం.

-శివ, మహాలక్ష్మి వీధి వేములవాడ

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని

రుద్రంగి, జూన్ 12: ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఎస్ఐ మోతీరాంతో కలిసి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు తప్పనిసరిగా నియమ నిబంధనల ప్రకారం విత్తనాలు, ఎరువులు అమ్మాలని, అమ్మిన బిల్లులు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు. కార్యక్రమంలో తంగళపల్లి మండల వ్యవసాయాధికారి సంజీవ్, ఫర్టిలైజర్ షాపు యజమానులతోపాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Guduri Bhoomanandam, S/o. Late. Chinna Bhoomaiah, Aged 53 Yrs, Occ: Agriculture, R/o. H.No. 12-7-100, Shiva Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Tiled Roof House with open place bearing H.No. 1-34, Area: 631 Sq.yds, equl to 530.04 Sq.Mtrs, plinth Area: 576 Sq.feets, situated at Shivangalapally v/o, Konaraopet M/o, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: open place of Madupu Raji Reddy
South: open place of Vemula Gangadhar & Bommela Lingavva
East: open place of Madupu Raji Reddy
West: Road

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Masam Anusha, W/o. Jashuva, Aged 34 Yrs, Occ: House wife, R/o. H.No. 1-22, Kolanoor v/o Konaraopet m/o, Rajanna Sircilla, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The part of open plot No. 3, Area: 451 Sq.Yds, out which on sold Area 242 Sq.Yds, equl to 203.28 Sq.Mtrs, in Sy.No. 265, situated at Kolanoor v/o Konaraopet Mandal, G.P. Kolanoor Reg-sub-Dist Vemulawada, Reg-Dist Karimnagar.

**Bounded by:**
North: Road 18'-0" feet
South: Remaining part of plot No. 3 of Vendor
East: open place of Lingam Narsaiah
West: open place of Nerella Suresh Goud

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Female Accountants, Qul: B.Com(Accounts), Exp: 2 Yrs in Tally Software, Job Location Karimnagar, Salary: 12K-15K per Month, Negotiable, Interested candidates can send resume: 8977919477 (Whatsup), email: anilcholleti.ca@gmail.com.
NTK-350007

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 12 : విదేశీ విద్యకు ఉపకార వేతనాల కోసం జిల్లాలోని మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎంఏ భారతి గురువారం ఒక ప్రకటనలో కోరారు. విదేశీ విద్య చదవాలనుకునే మైనారిటీ విద్యార్థులు చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా విదేశాలు (USA /UK/Australia/Canada/Singapore/ Germa ny/ South Korea/Japan/France and Newze aland) విశ్వవిద్యాలయాల్లో (Post Gra duate), డాక్టరేట్ (Ph.D) కోర్సుల విద్యను అభ్యసిస్తూ ఉపకార వేతనం పొందడం కోసం అర్హత ఉన్న మైనారిటీ విద్యార్థుల (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు) దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఏడాది 1 జనవరి-2025 నుంచి 31 జూలై-2025 (స్ప్రింగ్ సీజన్ 2025) లో విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 30 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9949910328లో సంప్రదించాలని సూచించారు.

## మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు పథకం

కలెక్టరేట్, జూన్ 12 : తెలంగాణ ప్రభుత్వం మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకాన్ని ప్రారంభించిందని చేనేత జౌళిశాఖ ఏడీ జీ రాఘవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో చేరడానికి మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికులు డైయింగ్, డిజైనింగ్, వార్పిన్, వైండింగ్, సైజింగ్, వైపని, బ్లీచింగ్, రోలింగ్ కార్మికులు అర్హులని ప్రకటించారు. ఈ పథకం కాల పరిమితి 2 సంవత్సరాలు ఉంటుందని, జిల్లాలోని మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికులకు నెలకు గరిష్ఠ రూ.1200 వరకు లబ్ధిచేకూరుతుందని వెల్లడించారు. పథకంలో చేరడానికి జియో ట్యాగింగ్ చేయబడిన మరమగ్గాలపై పని చేస్తున్న మరమగ్గాల కార్మికులు అనుబంధ కార్మికులు మాత్రమే అర్హులని తెలిపారు. కార్మికుడు ప్రతి నెలా అతను పొందే కూలిలో 8 శాతం బ్యాంక్ ఖాతాలో జమ చేస్తే, ప్రభుత్వ వాటాగా 8 శాతం జమ చేయబడుతుందన్నారు. 24 నెలల తర్వాత లబ్ధిదారులకు కార్మికుని వాటా, ప్రభుత్వ వాటా వడ్డీతో కలిపి బ్యాంక్ ఖాతా నుంచి డ్రా చేసుకొని వినియోగించుకోవడానికి అనుమతించబడుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి దరఖాస్తులను ఈనెల 9 నుంచి కలెక్టరేట్‌లోని సహాయ సంచాలకులు చేనేత జౌళిశాఖ రాజన్న సిరిసిల్ల కార్యాలయంలో సమర్పించాలని ప్రకటించారు. ఇతర సమాచారం కోసం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు

వేమలవాడ రూరల్, జూన్ 12: హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల జైల శిక్ష, నాలుగు వందల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయకుమార్ జాదవ్ గురువారం తీర్పు వెల్లడించారని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వేముల సాయిచరణ్ అక్టోబర్ 25, 2020న గ్రామంలో జరిగిన దసరా సంబురాలకు వచ్చాడు. అదే గ్రామానికి చెందిన కట్ట గంగరాజు అతిగా మద్యం తాగి మత్తులో సిమెంట్ ఇటుకతో చరణ్‌పై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించాడు. దీంతో చరణ్ తల్లి వేముల సుమ బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న అప్పటి సీఐలు నవీన్‌కుమార్, బన్సిలాల్ కేసు దర్యాప్తు చేశారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సీఎంఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టగా కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాదించారు. దీంతో పూర్తిస్థాయి కేసును పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్ నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, నాలుగు వందల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్షపడేలా చేసిన అప్పటి సీఐతో పాటు ప్రస్తుత సీఐ, కానిస్టేబుల్‌కు ఎస్పీ అభినందనలు తెలిపారు.

# సినారె సేవలు చిరస్మరణీయం

- ఘనంగా సినారె వర్ధంతి

సిరిసిల్ల టౌన్, జూన్ 12: సాహితీవేత్తగా డాక్టర్ సీ నారాయణరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో గురువారం సినారె వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సినారె చిత్రపటం వద్ద నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ, సాహితీరంగంలో డాక్టర్ సినారె అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కుంబాల మల్లారెడ్డి, దార్ల సందీప్, గుండ్లపల్లి పూర్ణచందర్, రాపెల్లి దినేష్, వేణుగోపాల్‌రావు, ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, కంచర్ల రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సినారె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్



వేములవాడ రూరల్ : హన్మాజీపేటలో శ్రద్ధాంజలి నిర్వహిస్తున్న కవులు

### హన్మాజీపేటలో..

వేములవాడ రూరల్, జూన్ 12 : వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని సినారె కర్పూర క్షేత్రంలో వేములవాడ కవులు, కళాకారులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ కవులు మాట్లాడుతూ, సినారె మన మధ్య లేకున్నా ఆయన కవిత, రచనలు మన మధ్యే ఉంటాయన్నారు. పాటలు ఉన్నంత కాలం ఆయన మనమధ్యలోనే ఉంటారన్నారు. అలాగే వేములవాడ నంది కమాన్ వద్ద రెడ్డి సంఘ భవనంలో ఉన్న సినారె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవులు నర్సన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారార్‌ను సందర్శించిన కేంద్ర కమిటీ సభ్యులు

బోయినపల్లి రూరల్, జూన్ 12: బోయినపల్లి మండలంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయాన్ని సెంట్రల్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ జాయింట్ సెక్రటరీ సెంతల్ రాజన్ చొక్కాలింగం ఆధ్వర్యంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సైంటిస్ట్ సుధీర్ కుమార్, కృష్ణ గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ ఈఈ ధీరజ్ సింఘాల్ పరిశీలించారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలు ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు వాటర్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలు తెలుసుకొని, ఇక్కడి నుంచి ఏయే ప్రాంతాలకు వాటర్ పంపిస్తారో నివేదిక తీసుకున్నారు. ప్రాజెక్టును గేట్ల ద్వారా నీటిని విడుదల చేసేటప్పుడు ఎలాంటి చర్యలు, ప్రజలకు ఎలా చెప్తారు అని ఇంజినీర్లను అడిగి వివరాలు సేకరించారు. ప్రాజెక్టు కింద ఎంత విస్తీర్ణంలో ఆయకట్టు ప్రాంతం ఉందని వంటి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సెంతల్ రాజన్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజనలో భాగంగా హర్ ఘర్ జల్, హర్ ఖేతి పానీలో పథకాన్ని ఇక్కడ అమలు చేసేందుకు ప్రాజెక్టును పరిశీలించినట్లు తెలిపారు. మరో రెండు రోజులపాటు మిడ్ మానేర్ ప్రాజెక్టు నుంచి వాటర్ వెళ్లే ఇతర ప్రాజెక్టులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రాజెక్టు ఈఈ జగన్, డీఈలు రాజు, శ్రీనివాస్, ఏఈలు రాధిక, అనుపమ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులు ఉన్నారు.



ఎస్సారార్‌ను సందర్శించిన కేంద్ర కమిటీ సభ్యులు

## భూ భారతిపై అవగాహన

ఎల్లారెడ్డిపేట, జూన్ 12: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అధ్యక్షతన భూభారతిపై రైతులు, డైరెక్టర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సంఘం కార్యాలయ ఆవరణలో పలు అంశాలపై వివరించారు. ఇక్కడ సంఘ డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహారెడ్డి, గంద్ర ప్రభాకర్ రావు, కస్తూరి రామచంద్రరెడ్డి, ల్యాగల సతీశ్, కోనేటి ఎల్లయ్య, కనకట్ల సుధాకర్, రైతులు ఎరుపుల రాజయ్య, నల్ల పరశురాములు, బందారపు బాల్‌రెడ్డి, పోతారపేట దేవయ్య, ఎనగందుల నరసింహులు, హాసన్, లంబ సత్యం, సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్, సంఘ సిబ్బంది ఉన్నారు.

## కొండాపూర్‌లో కరెంట్ మోటర్ల చోరీ

ముస్తాబాద్, జూన్ 12 : మండలంలోని కొండాపూర్ గ్రామంలో నలుగురు రైతుల మోటర్లు చోరీ అయ్యాయి. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మోటర్లను ఎత్తుకెళ్లారని బాధితులు పెండ్యాల జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, సబ్బని శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయాన్ని గురువారం పోలీసులకు తెలిపామన్నారు.

## యోగా ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 12 : జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దశాబ్ధి ఉత్సవాల్లో పాల్గొనాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశిప్రభ కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం యోగా పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇక్కడ సహాయ నోడల్ అధికారి డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డీపీఎం తిరుపతి, యోగా శిక్షకులు బొల్లాజి శ్రీనివాస్ ఉన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 86 లక్షలు

వేములవాడ టౌన్, జూన్ 12: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం 86 లక్షల 85 వేల 307 రూపాయలు సమకూరిందని ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో బంగారం 83గ్రాములు,వెండి 5 కిలోల 500 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ ఆదాయం 15 రోజులదని అధికారులు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో ఏఈవోలు, ఆలయ పర్యవేక్షకులు, సీనియర్, జూనియర్, రికార్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది, రాజ రాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


## దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట, జూన్ 12: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ ఖాళీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అంచ శివకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టులు బోధించడానికి సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 16న పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పీఏసీఎస్ చైర్మన్‌పై ఫిర్యాదు

బోయినిపల్లి రూరల్, జూన్ 12: బోయినపల్లి మండలం మాన్వాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డిపై గురువారం వైస్ చైర్మన్ బొల్లం జీవన్ కుమార్ జిల్లా కోఆపరేటివ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సంఘం సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని, తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘంలోని ఆర్థిక లావాదేవీలు సక్రమంగా లేవని, వాటిపై స్పెషల్ ఆడిట్ జరపాలని, ఆర్థిక లావాదేవీల అవకతవకలపై విచారణ జరపాలని కోరారు.

## మిలిటరీ డ్రెస్ కోడ్‌లో ఆలయ భద్రతా సిబ్బంది



రాజన్న ఆలయంలో మిలిటరీ డ్రెస్ కోడ్‌తో భద్రతా సిబ్బంది

వేములవాడ, జూన్ 12: వేములవాడ రాజన్న ఆలయంలో ఎస్‌పీఎఫ్ భద్రతా సిబ్బంది ఏఎస్ఐ ఒకరు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, పదిమంది పోలీసులు నిత్యం భద్రతాపరమైన విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇకపై వారంలో రెండు రోజులు మిలటరీ డ్రెస్‌తో విధులు నిర్వహించనున్నారు. గురువారం డ్రెస్ కోడ్‌తో విధులు నిర్వహించినట్లు ఏఎస్ఐ మహేందర్ తెలిపారు.


## చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలి



గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఎగ్ బిర్యాని వడ్డించిన అంగన్‌వాడీ టీచర్లు

ఇల్లంతకుంట, జూన్ 12 : మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి, అనంతారం గ్రామాల్లో అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణి, మంగవ్వ, ఏఎన్ఎం స్వరూప, తార, కార్యదర్శి విజయలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు, తదితరులున్నారు.


## నిత్యాన్నదాన సత్రానికి రూ.10 లక్షల విరాళం



బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్మాణానికి విరాళాన్ని అందిస్తున్న మామిడిపెల్లివారి కుటుంబసభ్యులు

వేములవాడ టౌన్, జూన్ 12 : వేములవాడ పట్టణంలోని శంకర మఠం వెనుకగల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అభినవ విద్యాతీర్థ సదన నిర్మాణానికి కీ.శే. మధురకవి మామిడిపెల్లి సాంబకవి జ్ఞాపకార్థం వారి కుమారులు విరాళాన్ని బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు అందజేశారు. కుమారులు మామిడిపెల్లి రాజన్న, శోభ దంపతులు, కోటేశ్వరశర్మ, మణెమ్మ దంపతులు రూ.5 లక్షలు, మామిడిపెల్లి శ్రీనివాస్, సుజాత దంపతులు రూ.5 లక్షలు గదుల నిర్మాణాలకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ మధు రాధాకిషన్, మామిడిపెల్లి వెంకటేశం, పురాణం రాము, చెర్లపెల్లి సీతారాములు, తిగుళ్ల కిషన్, రాగంపేట దేవేందర్, నమిలకొండ ఉమేశ్, మామిడిపెల్లి శరత్ తదితరులున్నారు.

## పుట్టిన రోజున మొక్క నాటిన చిన్నారి



తడగొండలో మొక్క నాటి నీరు పోస్తున్న చిన్నారి గీతిక

బోయినపల్లి రూరల్, జూన్ 12 : గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన వ్యవస్థాపకుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరితసేనలో పాల్గొని మొక్క నాటింది చిన్నారి గీతిక. బోయినపల్లి మండలం తడగొండ గ్రామం పరశురాం, వనిత గార్ల కుమార్తె గురువారం పుట్టినరోజు కాగా తమ ఇంటి ఆవరణలో మొక్కనాటింది. ఇక్కడ చింతల కోటి పరశురాం, శ్వేత, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ ఉన్నారు.

# తెరుచుకున్న పాఠశాలలు

బోయినపల్లి రూరల్/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/ఇల్లంతకుంట/రుద్రంగి/వేములవాడ రూరల్/బోయినపల్లి రూరల్, జూన్ 12: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలోకి విద్యార్థులను ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. కోరెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులపై టీచర్లు పూలు చల్లి, గుండన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గులాబీ పూలు ఇచ్చి పాఠశాలలోకి ఆహ్వానించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందించారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట ప్రాథమిక పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల పరిసరాలు, బెలూన్‌లు, మామిడి తోరణాలు, అరటి ఆకులతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్, ఉపాధ్యాయులు నరేశ్, రజిత, ప్రశాంత్ కుమార్ ఉన్నారు.

కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ మంగ, గ్రామాధ్యక్షుడు లంబ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కొలనూర్, కోనరావుపేట, నిమ్మపల్లితోపాటు పలు గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా మదన్‌లాల్, నేతలు వీరవేణి తిరుపతియాదవ్, స్కూల్ చైర్మన్లు, ఉపాధ్యాయులున్నారు.



చందుర్తి : విద్యార్థిని అడ్మిషన్ ఫాం అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

చందుర్తి,జూన్ 12:ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కపిల నరేశ్ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతిలో చేర్పించి విప్ చేతుల మీదగా అడ్మిషన్ పొందారు. దీంతో నరేశ్‌ను విప్ అభినందించారు. ఇక్కడ ఎంఈవో వినయ్‌కుమార్, ఉపాధ్యాయులు న్నారు.

ఇల్లంతకుంట మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశామని ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత అన్నారు. ఇక్కడ అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ కూనబోయిన వినోద, ఉపాధ్యాయులు మహేశ్ చంద్ర, రమణారెడ్డి, మధుసూదన్‌రావు, అనిల్, ప్రదీప్ రెడ్డి, లత, మంజుల, సునిత, పుష్పలత, కవిత, స్వప్న, తదితరులున్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లిలో ఎంఈవో కిషన్ విద్యార్థులకు పుస్తకాలతోపాటు స్కూల్ యూనిఫాంలు అందజేశారు. బోయినపల్లి మండలంలోని కొదురుపాక ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కరీంనగర్ లోని శ్రీ వాసవి ఇంటర్నేషనల్ క్లబ్, వాసవి క్లబ్, వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఇక్కడ ప్రెసిడెంట్ కామని తిరుమల్లేశ్ గుప్తా, కార్యదర్శి చిట్టిమల్ల సత్యనారాయణ, వాసవి వనిత క్లబ్ కార్యదర్శి ఓజ్జల రాజమణి, కోశాధికారి గంప హరిణి, హెచ్ఎంలు ఉషారాణి, రెడ్డి, సురేందర్ స్వామి, జోగినపల్లి సత్యనారాయణ రావు తదితరులున్నారు.



ఎల్లారెడ్డిపేట : కిషన్‌దాస్‌పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సందడి



కోనరావుపేట : నిజామాబాద్ జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేస్తున్న మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణరెడ్డి



బోయినపల్లి రూరల్ : గుండన్నపల్లిలో విద్యార్థులకు పూలతో స్వాగతం పలుకుతున్న టీచర్

## కార్మికుల వేతన సవరణ జీవోను ఆమోదించాలి

కలెక్టరేట్, జూన్ 12 : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ జీవోను ఆమోదించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంసీ) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని కోటీ 50 లక్షల మంది కార్మికుల వేతన సవరణ జీవోను ఆమోదించి ప్రస్తుత వీడీఏ పాయింట్ల వద్ద లెక్కించి ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు, కార్మికులు

## విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

బోయినపల్లి రూరల్, జూన్ 12: కోరెం గ్రామంలో గురువారం ఉదయం విద్యుత్ షాక్‌తో పాడి బర్రె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన రోమాల అంజయ్య రోజు మాదిరిగా బర్రెను మేతకు తీసుకెళ్తున్నాడు. వెళ్లే దారిలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం ఉండగా, వర్షానికి నిలిచిన నీటిలో విద్యుత్ ప్రవహించి షాక్ రావడంతో బర్రె మరణించిందని తెలిపారు. దాదాపు లక్ష రూపాయలు విలువగల బర్రె మృతి చెందడంతో రైతు అంజయ్య బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు అంజయ్య వేడుకుంటున్నాడు.